*అరుణ్ జైట్లీ గారు తమ ఉత్తర ప్రతిపై శ్రీ అన్నా హజారే గారికి వ్రాసిన ఉత్తరం:*


**అరుణ్ జైట్లీ**

పార్లమెంటు సభ్యులు

ప్రతిపక్ష నాయకులు

(రాజ్య సభ)

43, పార్లమెంటు హౌసు,

క్రొత్త ఢిల్లీ –110001

ఫోను:2306707. 23034883

ఫాక్సు:23793433


తేదీ: డిసెంబరు 10, 2013

గౌరవ అన్నా గారికి,

లోక్పాల్ ను గురించి మీరు నవంబరు 30, 2013 నాడు వ్రాసిన ఉత్తరం నాకు అందింది. నేను, నా పార్టీ సామాజిక బాధ్యతకు సంబంధించిన విషయంలో అత్యున్నత సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాము, అందువలన లోక్పాల్ బిల్లును వెంటనే తీసుకు రావలసిన అవసరాన్ని గుర్తించాము.

నేను ఈ ఉత్తరం వ్రాసేందుకుగల ముఖ్యోద్దేశం, మీ ఉత్తరంలో కనిపించిన అపోహలు ఏవైతే చోటు చేసుకోన్నాయో, అటువంటి వాటిని దూరం చేయడానికే. డిసెంబరు 27, 2011 నాడు లోక్ సభ అనుమతించిన బిల్లు జన లోక్పాల్ బిల్లు కాదు, అది మా అభిప్రాయాలకు కూడా సరితూగలేదు. ప్రభుత్వం దానికి లోక్ సభలో ఉన్న ఆధిక్యతను ఉపయోగించి అనుమతించిన బిల్లు, లోక్పాల్ ను స్వతంత్ర్య సంస్థగా కాకుండా, ఒక ప్రభుత్వ అధికారం క్రింద పనిచేసే సంస్థగా నిర్వచించింది. నిజానికి, ప్రభుత్వం తలపెట్టిన లోక్పాల్, మేముగానీ, మీరుగానీ ఉద్దేశించినది కాదు. ఇటువంటి అంశాలను 29/12/2011 నాడు రాజ్య సభలో రేకెత్తించాము. 'ప్రభుత్వ లోక్పాల్' ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించిన లోక్ సభ అమోదించిన ఆ బిల్లులోని అంశాలను ప్రతిపక్షాలు పూర్తిగా వ్యతిరేకించాయి. మేము ఎలాగూ లోక్పాల్ చట్టానికి కట్టుబడి ఉన్నాముగనుక, దానిని పూర్తిగా తిరస్కరించడం కాకుండా, లోక్పాల్ ను ఒక విశ్వసనీయ సంస్థగా ఏర్పరిచేందుకు కావలసిన మార్పులను ప్రతిపాదించాము. ఆ మార్పులను చేర్పులను అనుమతించేందుకు

కావలసిన ఆధిక్యం మనకు ఉన్నది. రాజ్య సభలో ప్రతిపాదించిన మార్పుల ప్రతిని ఈ ఉత్తరంతోప్ జోడించడం జరిగింది. అలా మార్పులు చేర్పులను అనుమతించిన బిల్లును మరలా లోక్ సభ అనుమతికోసం తిరిగి పంపవలసి ఉండెను. కానీ, రాజ్య సభ అధ్యక్షుడు సభకు నిరంతర వాయిదాను ప్రకటించడం, విశ్వసనీయ లోక్పాల్ ను ఏర్పాటు చేసే చట్టం చేసే అవకాశాన్ని దేశానికి నిరాకరించడం జరిగాయి.

ఆ తరువాత, ఆ బిల్లును రాజ్య సభ సెలెక్ట్ కమిటీకి పంపారు. ఆ సెలెక్ట్ కమిటీలో నేను కూడా ఒక సభ్యుడను. మా పార్టీ తమ సభ్యులైన శ్రీ రాజీవ్ ప్రతాప్ రూడీ, శ్రీ భుపెందర్ యాదవ్, మరియు నా ద్వారా సెలెక్ట్ కమిటీలో మా ప్రతిపాదనలను ప్రవేశపెట్టాము. ఆ ప్రతిపాదనలు వెటికైతే మా పార్టీ కట్టుబడి ఉన్నదో వాటిని ఈ ఉత్తరంతో చేర్చి పంపుతున్నాను. సెలెక్ట్ కమిటీ మా ప్రతిపాదనలలో చాలా వాటిని ఆమోదించినప్పటికీ, కొన్నింటిని తిరస్కరించింది. సెలెక్ట్ కమిటీ నివేదికను పార్లమెంటు ముందు ఉంచవలసి ఉన్నది. పార్లమెంటు మాత్రమే దానికి ఎటువంటి మార్పులను చేర్పులనైనా ఆమోదించగలదు. కానీ, ప్రభుత్వం దానిని జనవరి 31, 2013 నాడు క్యాబినెట్ ముందు పెట్టి తప్పు చేసి, దానిని ఇంకా నీరుగార్చింది. ఈ ప్రక్రియకు వ్యతిరేకముగా నేను పిబ్రవరి 1, 2013 నాడు వ్రాసిన వ్యాసంలో దానికి వ్యతిరేకమైన భావనకు తెలిపాను. ఆ అంశాలను మార్చి 6, 2013 నాడు రాజ్య సభలో లేకెట్టించాను.

అయినప్పటికీ ఈ నీరుగార్చిన బిల్లును చర్చలకోసం అజెండాలో పట్టాలని కోరాను. కానీ ప్రభుత్వానికి దానిని అజెండాలో పెట్టేందుకు చిత్తసుద్ధి ఉన్నట్టు కనిపించడం లేదు. మా పార్టీ ఈ బిల్లుపై తీసుకొన్న బహిరంగ నిర్ణయంతో, దానిని ముందుకు తీసుకెళ్ళే విషయంలో మేము ఎవరికీ వెనుకాడడం లేదు. ఇంత వివరమైన ఉత్తరాన్ని నేను ఎందుకు వ్రాస్తున్నానంటే, ఈ విషయంపై మా పార్టీ యెక్క, నా యెక్క అభిప్రాయాన్ని స్పష్టం చేయడానికి మాత్రమే.

కృతజ్ఞతలతో,

మీ విధేయులు,

(అరుణ్ జైట్లీ)

చేరవలసిన వారి చిరునామా:

శ్రీ కే.బి. అలియాస్, అన్నా హజారే,

రాలేగాం సిద్ధి, పార్నేర్ తాలూకా,

అహ్మద్నగర్ జిల్లా (మహారాష్ట్ర)

-మీకు ఇదివరకే తెలిపిన పత్రాలను చేర్చడం జరిగింది.